### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 35

# ఆయన యొక్క రెండవ సృష్టి

## (HIS SECOND CREATION)

2కొరింధీ 5:17, "ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో అన్నియూ క్రొత్తవాయెను".

ప్రకటన 3:14, లవొదికయలో ఉన్న సంఘపుదూతకు ఈలాగు వ్రాయుము.

ఆమెన్ అనువాదును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు. చెప్పు సంగతులేవనగా."

దీనిగూర్చి ఈదినమునకు పంపబడ్డ దేవుని ప్రవక్త ఏమన్నాడో మనము చూద్దాము:

దేవుని సృష్టికి ఆదియునైనవాడు. ఆయన ఏమైయున్నాడో దానినే ప్రభువైన యేసు చెప్పుచున్నాడు. కాని ఆ మాటలు మనకు వినబడుచుండగా ఖచ్చితమైన అర్ధమును ఇచ్చుటలేదు. అవి వినపడుచున్నట్లుగా కేవలము మనము వాటిని తీసుకొనుచున్నప్పుడు కొందరు ప్రజలు (నిజానికి జన సమూహములు), దేవుని సృష్టికి యేసు ఆదియైయున్నాడనే భావనకు వస్తారు. అప్పుడు ఈమొదటి సృష్టి, అది దేనికైతే కలిగియున్నదో మిగిలిన విశ్వమంతటిని సృజించియున్నది. కాని అది నిజముకాదు. మీకు తెలుసు, అది మిగిలిన బైబిలు వాక్యమంతటితో వరుసగావుండదు. "దేవుని సృష్టికి ఆయన ఆది సంభూతుడై యున్నాడని లేక విశ్వకర్తయైయున్నాడని దేవుని వాక్యము చెప్పుచున్నది. ఇప్పుడు యేసు దేవుడైయున్నాడని, దేవుడేనని నిశ్చయముగా మనము ఎరుగుదుము. ఆయన సృష్టికర్తయై యున్నాడు.

యోహాను 1:3, "సమస్తమును ఆయన మూలముగా కలిగెను కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు".

అది ఎవరిని గూర్చి చెప్పబడినదో అది ఆయనేమైయున్నాడు "ఆదియందు దేవుడు. భూమ్యాకాశములను సృజించెను (ఆది 1:1). ఇంకా నిర్గ 20:11లో అది చెప్పబడినది.. "ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవదినమున విశ్రమించెను అందుచేత యెహోవా విశ్రాంతిదినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను". చూడండి, వినందేహములేదు ఆయన సృష్టికర్తయైయున్నాడు. ముగించబడిన 'భౌతికమైన సృష్టికి ఆయన సృష్టికర్తయైయున్నాడు.

నిశ్చయముగా ఈమాటలు బావవేమిటో మనము చూడగలము. ఎయితరతర్జుమాను కలిగియున్నను దేవుడు దేవుడని సృజించాడని భావమవుతుంది. దేవుడు స్వయముగా తానే సృష్టికర్తయైయుండగా, దేవుడు ఎలా ఎలా సృజించబడతాడు?

కాని ఇప్పుడు ఆయన సంఘము మధ్యలో నిలబడుచున్నాడు. ఆయన అక్కడ నిలబడియుండగా ఈచివరి యుగములో ఆయన ఎవరైయున్నారో బయలు పర్చుచున్నాడు. "దేవుని సృష్టికి ఆయన కర్తయైయున్నాడని", ఆయన తన్నుతాను పిలుచుకొనుచున్నాడు. ఇది మరొక సృష్టియైయున్నది. అది సంఘముతో చేయనదియైయున్నది. ఇది ఒక ప్రత్యేకమైన హోదాలో ఆయనే స్వయముగా, ఆయన ఆసంఘము యొక్క సృష్టికర్తయైయున్నాడు. పరలోకపు పెండ్లికుమారుడు తనసొంత పెండ్లి కుమార్తెను, సృజించియున్నాడు. దేవుని ఆత్మగా, ఆయన దిగివచ్చి, తనశరీరము సృజించబడుటకు, ఆరక్తకణములను కన్య మరియలో ఆయనే సృజించుకొనియున్నాడు. నేను దానిని తిరిగి చెప్పుగోరుచున్నాను. ఆశరీరమునకు కావలసిన రక్తకణములను సహితము కన్య మరియ గర్భములో ఆయన సృజించుకొనియున్నాడు. మరియద్వారా మానవసంభంధమైన అండమునకు కేవలము పరిశుద్ధాత్మవచ్చి జీవమునిచ్చుటచాలదు. అది మానవాళి పాపసంభంధమైన ఒక దేహమును ఉత్పత్తి చేసినట్లువుతుంది. అది "కడపటి ఆదామును", ఉత్పత్తిచేసి యుంచేదికాదు (1కొరింథీ 15:45- 49), ఆయన గూర్చి అది చెప్పబడినది, "ఒకశరీరమును నీవు (తండ్రి) నాకు సిద్దపర్చితివి". (హెబ్రీ 10:5-7). ఆదేహమును సిద్దపర్చినది దేవుడు (మరియకాదు). మరియ మానవసంభంధమైన పొదుగు యంత్రమైయున్నది మరియు ఆపరిశుద్ధబాలుని గర్భములో మోసి ఆయనను పుట్టుకనకు తెచ్చియున్నది. (అది దేవ-మానవుడై,) యున్నాడు. ఆయన దేవుని కుమారుడైయున్నాడు. ఆయన నూతన సృష్టియైయున్నాడు. మానవుడు మరియు దేవుడు కలుసుకొని ఐక్యమైనారు. ఈ క్రొత్తజాతిలో ఆయన ప్రధముడైయున్నాడు. ఈక్రొత్తజాతికి ఆయన శిరస్సుయైయున్నాడు.

కొలస్సీ 1:18, "సంఘము అనుశరీరమునకు ఆయనే శిరస్సు ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను".

కొరింథీ 5:17, "కాగా ఎవరైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవిగతించెను, ఇదిగో క్రొత్తవాయెను.

మనిషి పాతసృష్టియొక్క క్రమమైయున్నట్లు అక్కడే మీరు చూడగలరు, ఇప్పుడు క్రీస్తుతోటి ఐక్యతలో అతడు దేవుని యొక్క నూతన సృష్టియైయున్నాడు.. ఎఫెసీ 2:10, "సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము."

ఎఫెసీ 4:24, "నీతియు యధార్థమైన భక్తియుగలవారమై, దేవునిపోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను".

క్రొత్త సృష్టిఅనగా పాతసృష్టిమీద తయారుచేయుటకాదు, అలాగైనచో అది నూతనసృష్టి అని పిలువబడదు. అది ఖచ్చితముగా, "క్రొత్తసృష్టి", అని చెప్పియున్నది. పాతదానికి వేరుగా, అది మరొక సృష్టియైయున్నది. శరీరమార్గముల ద్వారా ఎంతమాత్రము

ఆయన పనిచేయుటలేదు. ఆరీతిగానే ఆయన ఇశ్రాయేలుతో పనిచేసియున్నాడు. ఆయన అబ్రహామును ఎన్నుకొనియున్నాడు, మరియు అబ్రహాము కుమారుడైన దైవభక్తిగల ఇస్సాకు వరుస ద్వారా ఎన్నుకొని యున్నాడు. కాని ఇప్పుడు ఆయాభాషలు మాటలాడు వారిలోను ప్రతిప్రజలోను ప్రతిజనములోను ఒక నూతనసృష్టిని ఆయన ఉద్దేశించియున్నాడు (ప్రకటన 5:9-10). ఆసృష్టికి ఆయన మొదటివాడైయున్నాడు. ఆయన మానవరూపములో సృజించబడిన దేవుడు. ఇప్పుడు ఆయన తన ఆత్మద్వారా తనకొరకు అనేకమంది కుమారులను సృజించుచున్నాడు. సృష్టికర్తయైనదేవుడు, తన సృష్టియొక్క ఒక భాగముగా తన్నుతాను సృజించుకొనుచున్నాడు.

ఇదిదేవుని యొక్క నిజమైన ప్రత్యక్షమైయున్నది. ఇది ఆయన ఉద్ధేశ్యమైయున్నది. ఈఉద్ధేశ్యము ఎన్నికద్వారా రూపము ధరించియున్నది. అందుచేతనే ఆయన తిన్నగా క్రిందికి చివరియుగము వరకు అన్నీ ముగింపువరకు చూచి, మరియు ఇంకనూ తన్నుతాను సంఘము మధ్యలో ఈదేవుని నూతన సృష్టి యొక్క కర్తగా తన్నుతాను చూచుకొనెను. ఆయన ఉ తృష్టమైనశక్తి దానిని నెరవేర్చినది. తన సొంత ఆదేశముద్వారా ఈనూతన సృష్టి యొుక్క సభ్యులను ఆయ౦న ఎన్నుకొనెను. తనచిత్తప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తుద్వారా తనకు కుమారులుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొనెను (ఎఫెసీ 1:5). తనయొక్క సర్వజ్ఞానము, సర్వశక్తిద్వారా ఆయన దానిని నెరవేర్చెను. ఆయనకు నిశ్చయత లేనిదే తానుసంఘము మధ్యలో నిలబడి తనసోదరులనుండి మహిమను స్వీకరించుచున్నట్లు ఆయన కనీసము ఎట్లు తెలుసుకొనును? ఆయన అన్నిటిని ఎరిగియున్నాడు. మరియు ఆయన ఎరిగియున్న ప్రకారము, ఆయన ఉద్దేశ్యము మరియు ఆయన అభీష్టము నెరవేరునట్లు ఆయన అన్నింటిని నిర్ణయించియున్నాడు.

ఎఫెసీ 1:11, "దేవుడు తనచిత్త ప్రకారమైన సంకల్పమును బట్టి, మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తనచిత్తాను సారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు". హల్లెలూయ! నీవు ఆయనకు చెందియున్నావని సంతోషించవా?(1)

పరిశుద్ధాత్మ ఉజ్జీవమును గూర్చి, విమర్శకులు దూరమునుండి నిలబడి విమర్శించూ కొంటూ పోవుట నేను చూశాను. మరియు కొంత సమయము తరువాత, అదే మనిషిని దేవుడు పట్టుకొని అతనిని మార్చటం, మరియు అతడు ఇక్కడే వేధిక మీద నిలబడి ఒకప్పుడు తాను ద్వేషించినదానినే భోధించుచున్నాడు. అది ఒక నమ్మలేని నిజము. దేవుడు ఒక అవిశ్వాసిని తీసుకొని ఎలా అతనిని ఒక విశ్వాసిగా మార్చుచున్నాదో చూడండి.

దానిని ఎవరునూ వివరించలేరు. కాని అది ఒక నమ్మలేని నిజం. కారణము అది ఒకదేవుని అద్భుతము. ఒక మనిషి తన వ్యక్తిత్వమునుంది క్రీస్తు యేసులో ఒక నూతన వ్యక్తిగా మార్పుచెందినపుడు, అతడు ఒక నూతనసృష్టిగా మారును. అతడు ఇక ఎంతమాత్రము ఇదివరకు ఉన్నట్లుగాయుండదు (గలతీ 6:15-16), అతడు సంపూర్ణముగా క్రీస్తు యేసులో ఒక నూతన సృష్టియైయున్నాడు. (2)

సంఘము సరిగానడుచునట్లు, సరియైనదానిని చేయునట్లు, తన్నుతాను సరైనదిగా కనబరుచుకొనునట్లుగా, సంఘమును తయారు చేయగలుగునది ఏదైనాయున్నచో, అదేదేవుని నుండి పరలోకము నుండి తిన్నగా వచ్చుచున్న పరిశుద్ధాత్మ మరియు అగ్ని బాప్తిస్మమే సంఘమును తిన్నగా సరిచేయును (మత్తయి 3:7-12). దీనిని గూర్చి మరియు దానిని గూర్చి, చిన్నచిన్నవాటినిగూర్చి ఆందోళన చేయుటకాదు, కాని దేవుని ప్రేమ యొక్క మంటలను వ్యాపింపచేయుచున్న పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము దిగివచ్చి నీహృదయమములోని చెత్తను తుడిచివేయును (రోమా 5:3-5), నిన్ను క్రీస్తుయేసులో ఒక నూతనసృష్టిగా చేయును. అప్పుడు స్త్రీలు తమ వెంట్రుకలను ఎదుగనిచ్చెదరు మరియు పురుషులు సిగరెట్లను కాల్చుటమానివేతురు. నేను మీకు చెపుతాను... కేవలము వారి మీదికి నీవు అగ్నిని రానిచ్చినయెడల ఈ కార్యములన్నియు తిన్నగా చేయబడతాయి. నిజము. (3)

దేవుడు మొదటిమనిషిని చేసినపుడు, ఆయన భూమ్యాకాశములను చేసియున్నాడు, మరియు ఆయన పాతసృష్టి మీదనిలబడి దానిని చూచి, ఆయనదానికి తీర్పుతీర్చలేదు. ఆయన దానినిచూచి, "అది ఎంతచక్కగావున్నది" అన్నాడు. ఆయన దానిని మెచ్చుకొన్నాడు. ఓ,మై. మీరు దానినిచూశారా? అది ఎంత చక్కగా యున్నదో, అని ఆయన చూశాడు. చెట్లు మరియు సమస్తమూ, పురుషుడు మరియు స్త్రీ, ప్రతిదీ పరిపూర్ణముగా యున్నది, అదంతయూ పరిపూర్ణముగాయున్నది. "అది చాలా చక్కగాయున్నదని", ఆయన అన్నాడు (ఆది 1:3). కాని ఇప్పుడు సాతాను దానిని వంకరగా చేసినది.

కాని దేవుడు తన మొదటి సృష్టిని నిందించనపుడు, ఇంకా ఎంత ఎక్కువగా ఆయన తన రెండవ సృష్టిని నిందించుట అసాధ్యమో, నీవు క్రీస్తుయేసులో ఒక నూతనసృష్టిగా సృజించబడినపుడు (ఎఫెసీ 2:14-17). నీకై నీవు దానిని చేయలేవు. నీవు దానిని ఎంత కోరుకొన్నప్పటికి లెక్కకాదు, నీవుదానిని చేయలేవు. అది ఒక దేవుని వరమైయున్నది. "నాతండ్రి ఆకర్షించితేనే తప్ప ఎవడును నాయొద్దకురాదు (యోహాను 6:44), మరియు నాయొద్దకు వచ్చు వారందరికి నేను నిత్యజీవమును అనుగ్రహించి అంత్యదినమున వారిని లేపుదును (యోహాను 6:39-40).

మరియు పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు నీకు క్రొత్త జన్మనిచ్చినపుడు, ఆయన కేవలము నిన్ను ఒక పరిపూర్ణమైన పనిగానే చూస్తాడు (యోహాను 3:1-8). మహిమ. ఆమెన్. ఆమెన్. ఆయన నీకు తీర్పుతీర్చలేదు, కారణమునీవు ఆయన చేతిపనియైయున్నావు.

(ఎఫెసీ 2:10). ఆమెన్. ఓ,మై. నేను ఒక మెధడిస్టువలె కేకలు వేయగోరుచున్నాను. దానిని ఆలోచించండి. నీవు దేవుని యొక్క చేతిపనియైయున్నావు. ఆయన దానిని ఎలాచేశాడు? అత్యధికమైన కృప. నీవు గంతులు వేశావనికాదు, నీవు సంఘమునకు వెళ్ళావనికాదు, నీవు ఒక క్రొత్త పేజీని త్రిప్పియున్నావనికాదు, కాని కారణము దేవుడు తనకృపద్వారా, నిన్ను క్రీస్తులోనికి మరియు ఆయన సహవాసములోనికి తెచ్చి, నిన్ను తన సొంతపరిపూర్ణమైన ఒక పనిగా చూస్తున్నాడు. ఎందుకు? "నేను అతనిని తెచ్చియున్నాను నేను రక్తమునకు అతనిని హాజరుపర్చాను, మరియు నాపనిలో ఏపొరపాటులేదు అని ఆయన అన్నాడు. నీవు దేవుని చేతిపనియైయున్నావు. (4)

ఆయన ఒక నూతనసృష్టిని ప్రారంభించాడు. అది ఏమైయున్నది? తన్నుతాను సృజించుకొనుటయే. దేవుడు శరీరధారియైమనమధ్య నివశించెను (యోహాను 1:14). బైబిలు చెప్పినది, "దేవుని సృష్టికి ప్రారంభములో..." దేవుడు మానవరూపములో సృజించబడినాడు, యేసుక్రీస్తులో, తనకుమారునిలో, దేవుడు నివశించాడు. రక్తమాంసములతో తనగుదారమును ఆయన నిర్మించుకొన్నాడు, మరియు ఆ గుదారములో నివశించియున్నాడు దేవుడు, ఇమ్మానుయేలు, "దేవుడు మనకు తోడు", అని అర్ధము', (మత్తయి 1:21-23). ఆయన తానే స్వయముగా దానిలో నివశించటానికి ఒక ఇంటిని నిర్మించుకొన్నాడు, దానిద్వారా. తానుపాలించే వారికి తన వాక్యమును ప్రతిబింభింప చేయగలడు. నీవు క్రీస్తునుచూచినపుడు దేవుడుఏమైయున్నాడో నీవు ఎరిగియున్నావా. (5)

జగత్తుపునాదికి ముందే అతనిపేరు గొర్రెపిల్లయొక్క జీవగ్రంధములో ఉంచబడి యున్నది. తరువాత దానినుండి ఆయన వాక్యముగా మారాడు. (అదే వాక్యశరీరము) అనగా అది ప్రత్యక్షమవుతుంది మరియు అదృశ్యమైపోతుంది. తరువాత ఆయన శరీరదారియై మరలా వెనుకటివలెనే మారిపోయినప్పుడు, అదే శరీరమును మహిమపర్చబడిన స్థితిలోనికి తిరిగి లేపెను. కాని నీవు నీవాక్యశరీరమును మరొక త్రోవగుండా దాటివచ్చి, పాపముద్వారా శోదించబదుటకు మాంసపు మనిషిగా మారావు, మరియు అప్పుడు "ఈభూసంబంధమైన నివాసము శిథిలమైపోయినను, మరొకటి ఇదివరకే మనకొరకు కనిపెట్టుచున్నది."

(2కొరింథీ 5:1) మనము ఇంకనూ ఆ దేహములను కలిగియుండలేదు. కాని చూడండి, ఈదేహము దేవుని ఆత్మను పొందినపుడు, అమర్థ్యమైన జీవమును నీలోనికి పొందినపుడు, అది ఈ శరీరమును దేవుని ఆత్మ స్వాధీనంలోనికి నడుపుతుంది. (రోమా 8:11), హల్లెలూయ.

"దేవుని మూలముగా పుట్టినవాడు పాపముచేయదు పాపము చేయజాలదు (1 యోహాను 3:9), "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏశిక్షా విధియులేదు. శరీరముననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొనువారు (రోమా 8:1). అక్కడే. నీవున్నావు. చూడండి, అది నీ శరీరమును లో పర్చుతుంది. నీవు ఇలా చెప్పవలసిన పనిలేదు. "ఓ, కేవలము నేను త్రాగుడును మానివేసినట్లైతే, లేక దానిని మాని వేసినట్లైతే..." కేవలము క్రీస్తులోనికి రమ్ము అది అంతా వెళ్ళిపోయినది. కారణము నీశరీరము ఆత్మకు స్వాధీనమైయున్నది, ఇక ఎంత మాత్రము లోక సంభంధమైన కార్యములకు లోనుకాదు అవి చనిపోయినవి. అవి చినిపోయినవి. బాప్తిస్మములో నీపాపములు సమాధి చేయబడి యున్నవి(రోమా 6:3-4) మరియు నీవు క్రీస్తులో నూతన సృష్టిగా మారియున్నావు. మరియు నీశరీరము ఆత్మకు స్వాధీనమగుచున్నది, సరియైన జీవితమును జీవించుటకు ప్రయత్నించును......

స్రీలైన మీరు పరిశుద్ధాత్మను కలిగియున్నామని చెప్పుకొంటూ బయటకు వెళ్ళి పొట్టిదుస్తులను ధరించుచున్నారు, మీరు దానిని ఎలా చేయగలరు? మీలోని దేవుని

ఆత్మ అలాటి కార్యమును చేయుటకు ఎన్నడైనా ఎట్లు అనుమతిస్తుంది? అది అలా ఎన్నడూవుండదు. నిశ్చయముగా అది అలావుండదు. ఆయన ఒక మురికి ఆత్మకాదు ఆయన పరిశు ద్ధాత్మయైయున్నాడు.

మరియు నీవు ఆత్మకు స్వాధీనమైనపుడు, అది నీపూర్తి వ్యక్తిత్వమును ఆ ఆత్మ స్వాధీనమునకు తెచ్చును. ఆ ఆత్మ అనగా ఈ లోకములో ఏమిటోకాదు, కాని ప్రత్యక్షపర్చబడిన వాక్యవిత్తనమే, లేక బ్రతికించబడిన, సజీవము చేయబడిన వాక్యమే (హల్లెలూయ). “దీనిని చేయవద్దుఅని బైబిలు చెప్పినపుడు”, ఆశరీరము త్వరగా దానికి లోబడుతుంది దానికి ఇక ప్రశ్నేలేదు. అది ఏమైయున్నది? అది పునరుద్ధానము యొక్క తీవ్రమైన పట్టుదలయైయున్నది (సంచకరువు, అనగా బయానా). (ఎఫెసీ 1:13-14, 2కొరింథీ 1:21- 22). ఈశరీరము మరలా లేపబడుతుంది. కారణము అది ముందే ప్రారంభించబడినది. అది ఒకప్పుడు పాపమునకు, మురికికి, మరియు క్షయతకు లోబడియున్నది, కాని ఇప్పుడు అది సంచకరువును కలిగియున్నది అది పరలోకముగా త్రిప్పబడినది (రోమా 6:15-19). ఇప్పుడు, నీవు ఎత్తబడుటకు వెళ్ళుటకు అదే సంచకరువైయున్నది. అదే సంచకరువు.

ఒకరోగి పడియుండి చనిపోవుచున్నాడు, మరణము తప్ప ఏమియు మిగలదు, అదే అతనికి జరిగేది. ప్రజలు కాన్సర్తో మరియు టి. బితో తినివేయబడిన వారి ఛాయలను నేను చూశాను, మరియు కొద్దిసేపటికి మాములుగా బలముగా ఆరోగ్యముగా యున్నవారివలే వారిని చూశాను. అక్కడ దైవిక స్వస్థత లేనియెడల అప్పుడు పునరుద్ధానము కూడా అక్కడ లేదు, కారణము దైవిక స్వస్థత పునరుద్ధానము యొక్క సంచకరువైయున్నది. ఆమెన్. బయానా డబ్బు అనగా మీకు తెలుసా, తెలుసా? అది డౌన్ పేమెంట్ యున్నది,

“మన అతిక్రమ క్రియలను బట్టి ఆయన గాయపర్చబడెను: ఆయన పొందిన గాయములు చేత మారు స్వస్థతనొందితిరి. (1పేతురు 2:21-25)(16) అప్పుడు నీవు నీవావడుకాదు. నీవు ఒక క్రొత్త సృష్టివైయున్నావు. ఆ మాటకు గ్రీకు భాషలో దాని భావము “ఒక నూతన సృష్టి”. నీవు తిరిగి సృజించబడియున్నావు. దేవునిశక్తి నీమీదికి వచ్చియున్నది, మరియు ఒక క్రొత్త సృష్టిగా నీవు సృజించబడియున్నావు (తీతు 3:4-7) అది భౌతికమైన పూర్తివ్యక్తిని, ఆత్మీయవ్యక్తిని, సమస్తమును దేవుని వాక్యము యొక్క స్వాధీనమునకు తెస్తుంది, మరొక ఇతర మార్గము లేదు.

నీవు ఒక క్రైస్తవుడని చెప్పుకొంటూ, దేవుని వాక్యమునకు ఒక్క విషయములో ఎలా అవిధేయత చూపగలవు?

పెంతికొస్తు దినమునాటి నమ్మకమైన ప్రజలవైపు మనము చూద్దాం. అక్కడ వారందరు మేడ గదిలో యున్నారు, మరియు వారందరు భయపడ్డారు. వారు యాజమాన్య హక్కును కలిగియున్నారు, మంచిది, కాని వారు భయపడ్డారు. అకస్మాత్తుగా పరలోకము నుండి బలమైన సుడిగాలివలె ఒక శబ్ధము దిగివచ్చింది (వారికి సారంశము క్రిందికి పంపబడినది) వారు కూర్చుండియున్న స్థలమంతయు నింపెను. (అ॥కా 2:1-13).

వారందరు దాని చేత బ్రతికించబడిరి, చివరకు వారి పిరికి తనమంతయు పోయినది... వారిలో ఒకరు ఎంతో భయపడ్డారు. వారు కనీసము ఒక పరిసయ్యుడని, ఒక సద్దూకయ్యుడని కూడా ఒప్పుకొనలేదు. కాని పరిశుద్ధాత్మ దిగివచ్చి యేసుక్రీస్తులోనికి వారికి బాప్తిస్మము ఇచ్చినపుడు(1కొరింథీ 12:13), వారు ఆయన శరీరములో శరీరముగా, ఆయన ఎముకలలో ఎముకగా, ఆయన వాక్యములలో వాక్యముగా వారు మారిరి. (ఎఫెసీ 5:30-32). అతడు ఒక నూతన సృష్టియైయున్నాడు. అతడు ఒక క్రొత్త వ్యక్తియైయున్నాడు. అది అతని దేహమును బ్రతికించినది. (7)

అప్పుడు ఒక నూతనసృష్టి, ఒకశాఖకు కాదు, కాని వాక్యమునకు. నీవు వాక్యము. యొక్క ఒక సృష్టియైయున్నావు. కారణమేము జగత్తుపునాధికి ముందే నీలో పునాధిరాయి వేయబడినది, మీరు దేవుని కుమారులుగా మరియు దేవుని కుమార్తెలుగా మీరు ముందుగానే నిర్ణయించబడినారు.

నీవు వేధాంతము ద్వారా ఎన్నడూ క్రీస్తును ఎరుగలేవు. విధ్యద్వారా నీవు ఎన్నడూ క్రీస్తును ఎరుగలేవు. ఒకవ్యక్తిగతమైన అనుభవము ద్వారా, నీవు క్రీస్తును ఎరుగవలసి యున్నావు, పైనుండి దిగివచ్చిన పరిశుద్ధాత్మద్వారా తిరిగి జన్మించినపుడు, నీ జీవితమును మార్చివేసి నిన్ను క్రీస్తు యేసులో ఒక నూతనసృష్టిగా మార్చును. అదే భిన్నమైనదిగా చేస్తుంది. అదే నిన్ను వేరైన వ్యక్తిగా చేస్తుంది. ఇప్పుడు, ఆకారణమును బట్టియే మనము రకరకములైన శాఖలను సిద్ధాంతములను కలిగియున్నాము. (9)

క్రైస్తవ్వము ఒక హాస్యముకాదు. అది ఒక జీవమైయున్నది. క్రైస్తవ్వము ఒక పుట్టుకద్వారా వస్తుంది. అది నీవు దేవుని ఆత్మద్వారా తిరిగి జన్మించినపుడు, క్రీస్తు యేసులో ఒక నూతన ఎ సృష్టిగా మారతావు, పాతసంగతులన్నీ గతించిపోయినవి మరియు అన్నియూ క్రొత్తవాయెను, గమనించండి. (10)

నన్ను మీకు చెప్పనియ్యండి ఇప్పుడు కేవలము సంఘములో చేరవద్దు. అది పనిచేయదు. నీవు తిరిగి జన్మించవలసియున్నది, ఏదో ఒక ఉద్రేకముతో చేసుకొన్నదికాదు, "సరే, నేను కేకలు వేశాను, నేను భాషలతో మాట్లాడియున్నాను." అని నీవు ఏదో చెప్పుటకాదు. నేను ఇది, అది, మరొకటిచేశాను అనుటకాదు''. నిజముగా నీహృదయములోపల నిన్ను మార్చుటకు ఏదోవచ్చినది, నీవు క్రీస్తు యేసులో ఒక నూతన సృష్టిగా మారావు, క్రీస్తు యేసు అనువ్యక్తిని నీవు చేర్చుకొన్నావు. పాత సంగతులు చనిపోయినవి, మరలా క్రొత్తవి జన్మించియున్నవి. నీవు సంగతులను సరిచేసుకొంటావు, నీవు తప్పుచేచిన వాటిని నీవు నీశత్రువులను ప్రేమిస్తావు నీమీద చెడ్డగా మాట్లాడే వారి కొరకు నీవు ప్రార్ధన చేస్తావు. అది నీవు ఒక క్రైస్తవుడవుగా ఉన్నపుడు (మత్తయి 5:43-48). చెట్టు అది కాసే ఫలముల ద్వారా అది తెలియబడుతుంది (మత్తయి 7:15-20). (11)

ఓ, మోసపోవద్దు, అప్పుడు దయ్యము మరొక దారిని కలిగియున్నది. దీని కొరకు కేవలము ఒక క్షణము మనకున్నది. దయ్యమునకు వంకర చేయుటకు అధికాక మరొక మార్గమున్నది... నీవంటావు, "మంచిది, బ్రెనోం సోదరుడా, నేను త్రాగుటలేదు, నేను

పొగత్రాగుటలేదు, నేను జూదమాడుటలేదు. నాభర్తమీద, లేక నాభర్యమీద నేను తిరగబడుటలేదు. నేను మంచి జీవితాన్ని జీవిస్తున్నాను. "కాని దయ్యము దానిని వంకరగా చేచినది. నీవు ఒక సంఘములో చేరినందున, నీవు బాగానే యున్నావని, నీదోషారోపణతో కూడిన మనస్సాక్షిని తృప్తి చెందునట్లు ఆలోచింపచేస్తాడు. ఆదితప్పు. అది వంకర చేయుటయైయున్నది.

ఒక సంఘములో చేరుట ద్వారా నీవు తృప్తిని పొందలేవు. నీవు కేవలము ఒక మానసికమైన వాడివిగా మారతావు. అది ఒక తెలివితో కూడిన సంగతి. కాని నీవు ఆయనను ఎరగనంతవరకు నీవు ఎన్నడూ తృప్తి చెందలేవు, పాపక్షమాపణగా, పాపము యొక్క ప్రశ్న పరిష్కరించబడినపుడు, నీవు ఆప్రియమైన, నెమ్మదియైన, ప్రశాంతమైన, నిత్యమైన, శాశ్వతమైన మించిన దేవుని సహవాసమును ఆయనతో కలిగియుంటావు. అప్పుడు సమస్త జ్ఞానమునకు సమాధానము నీఆత్మను శుద్ధి చేసియున్నది, మరియు క్రీస్తు యేసులో నిన్ను ఒక నూతన సృష్టిగా మార్చినది (ఫిలిప్పీ 4:6-7)(12)

స్నేహితులారా, అది సత్యము, సంపదలు డాలర్లచేత కొలవబడదు. సంపదలు పేర్లచేత మరియు కీర్తిప్రతిష్టలచేత కొలవబడవు. సంపదలు ఏవనగా ఒక మానవ హృదయములోనికి దేవుని రాజ్యము వచ్చినప్పుడు, అతని బావోద్రేకములను మార్చి, క్రీస్తుయేసులో అతనిని నూతనసృష్టిగా మార్చి, అతనికి నిత్య జీవమునిచ్చినపుడే, (యోహాను 5:24). అదే భూమి మీద అన్నిటికంటే ధనవంతమైనది.

ఈలోక సంభంధమైన వస్తువులలో నీవు పేదవాడవా? దగ్గు బిల్లు చెల్లించుటగాని లేక నూనె బిల్లును చెల్లించుట ఎట్లో కనీసము నీవు ఎరుగని వాడవా? నీవు బహుశ ఆ రీతిగా యుండవచ్చు నీవు అలా లేవని నేను నమ్ముదును. కాని నీవు ఆరీతిగా యుండియున్నచో, ఈభూమిమీద ఒక సంతోషభరితుడవైన ఒక పేదవానిగా నీవు ఈబిల్డింగ్ను విడిచి వెళ్ళవచ్చు. ఏడబ్బు ఎన్నడూ కొనజాలని సంసదలతో నీవు ఇక్కడనుండి వెళ్ళవచ్చు. నీవు నీహృదయమును క్రీస్తుయేసుతో ఐక్యము చేయవచ్చును, మరియు ఆయన నీహృదయములోనికి వచ్చి ఆకంట్రోల్ రూమ్ను తీసుకొంటాడు. మరియు ఏది వచ్చినా, ఏది వెళ్ళినా లెక్కకాదు, నీమిగిలిన జీవిత దినములన్నియూ నీవు సంతోషముగా ఉంటావు, (13)

ఏవాదము మీద, ఏఅనుభూతిమీద, ఎపద్ధతిమీద నీవు ఆధారపడవద్దు. నీవు దేవునితో వెళ్ళుము, దేవునితో మాత్రమే, నీజీవితము మార్చబడువరకు మరియు క్రీస్తులో నీవు ఒక నూతన సృష్టిగా మారువరకు నీవు అక్కడకు వెళ్ళుము. మిగిలిన వాటిని దేవుడే చూచుకొంటాడు. నీవు దేనినైనా చేయాలని ఆయన కోరినట్లైతే, అప్పుడు నీవు ఆయనతో మాట్లాడే షరతులమీద యున్నావు. ఆయన నీకు చెపుతాడు. (14)

**=వటవతీవఅఎవం:**

1. లవొదకయ సంఘకాలము. సంఘకాలము పుస్తకము పేజి. 336–337
2. నమ్మలేని నిజము. పేరా 32(63–0801)
3. స్పష్టము కాని బూరధ్వని (61–0315) పేరా. 68
4. విమోచనము ద్వారా సహవాసము. పేరా 215 - 217
5. గొర్రెల కాపరులకే ఎందుకు కనబడవలెను? పేరా. 98
6. ఈ మెల్కీసెదెకు ఎవరు? పేరా 70–75
7. దేవుడు ఏర్పరచిన ఆరాధనా స్థలము (65–0425) పేరా 97, 161
8. దేవుడు ఏర్పరచిన ఒకే ఆరాధన స్థలము (65–1128%వీ%) పేరా. 251
9. విశ్వాసము కొరకు పోరాడుట (56–0200) పేరా. 17.
10. దేవుడు ఆయన వాగ్దానము చేయును. (56–1209A) పేరా 32
11. వారి కన్నులు తెరవబడెను (57–04126) పేరా. 88
12. జీవము (57–0602) పేరా. 41
13. ఒకే దేవుని ఒక సంఘము యొక్క ఐక్యత (58–1121E) పేరా 142
14. తునాతునకలవుతున్న ప్రపంచము (63–0412M) పేరా. 51.